# వర్ష ఋతువు

*Bhammidipati Kameswari*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

వచ్చింది వచ్చింది
వర్షఋతువు
తెచ్చింది తెచ్చింది ఋతుపవనాలు

వడగాలుల బడలిన
పుడమితల్లికి
జడివానల
పులకింతలహర్షం ||వచ్చింది||

వాగువంకలన్ని
పొంగి పొరలేను
కొండ కోనలన్ని కళకళలాడేను

పంట పొలాలన్ని వరినాట్లునిండ

కర్షక జనాలమదిలో కోలాహలం

కూలివారి చేతిలోన
కూటికి చాలినంత పైకం

కడవల నిండుగ
గంజిమెతుకుల సంబరం ||వచ్చింది||

ఎండిన మ్రోడులన్ని
పచ్చగ మారేను
తరులతలన్ని చిగురులువేసి

తలలూచి పాడేను
తటాకములన్ని నిండుగ పారేను

వర్షఋతువు వలన ||వచ్చింది||

Post your comments on this article